ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 08.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. వివిధ అంశాలపై ప్రతిపక్ష పార్టీల గందరగోళం మధ్య పార్లమెంటు ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.
2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు బీహార్‌లో పర్యటిస్తారు.
3. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నిన్న మాస్కోలోని క్రెమ్లిన్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలుసుకుని వివిధ అంశాలపై చర్చించారు.
4. ఈరోజు అరుణాచల్ ప్రదేశ్‌లో అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అత్యంత అప్రమత్త రెడ్ అలర్ట్ జారీ చేసింది.

----------------------------

**PAR-ADJOURN**

వివిధ అంశాలపై ప్రతిపక్ష పార్టీల గందరగోళం మధ్య పార్లమెంటు ఉభయ సభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. లోక్ సభలో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారికి, ఈ వారంలో న్యూఢిల్లీలో మరణించిన మాజీ సభ్యుడు సత్యపాల్ మాలిక్‌కు కూడా సభ నివాళులర్పించింది. కాగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని నిర్వహించడానికి ప్రయత్నించారు. అయితే, బీహార్‌లో ఓటరు ప్రత్యేక పరిశీలన సవరణ జాబితాపై చర్చించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయడం ప్రారంభించారు. సభలో కార్యకలాపాలకు అంతరాయం కలగడంపై బిర్లా అసంతృప్తి వ్యక్తం చేశారు. గందరగోళం కొనసాగడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

కాగా రాజ్యసభ ఉదయం 11 గంటలకు సమావేశమైనప్పుడు, క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించింది. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ మాట్లాడుతూ.. రేపు 9వ తేదీన చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం 83వ వార్షికోత్సవం జరుపుకుంటామని, ఇది దేశం అవిశ్రాంత స్వాతంత్ర్య పోరాటంలో ఒక నిర్వచనాత్మక అధ్యాయం అని అన్నారు. 1942లో మహాత్మా గాంధీ ప్రారంభించిన ఈ ఉద్యమం బ్రిటిష్ వలస పాలనను అంతం చేయడానికి నిర్ణయాత్మకమైన, శక్తివంతమైన పిలుపునిచ్చిందని అన్నారు. వివిధ అంశాలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల నుండి తనకు 20 వాయిదా నోటీసులు వచ్చాయని, అయితే రూలింగ్ కారణంగా నోటీసులు తిరస్కరించామని డిప్యూటీ చైర్మన్ అన్నారు. ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాలకు తిరిగి వెళ్లి సభ సజావుగా సాగేందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అయినా గందరగోళం కొనసాగుతుండగా, డిప్యూటీ చైర్మన్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

**NSD**

---------------------------

**foreign tourist arrivals**

2025 జనవరి నుండి ఏప్రిల్ వరకు వైద్య సేవలు పొందేందుకు 1.31 లక్షలకు పైగా విదేశీ పర్యాటకుల భారత్ కు వచ్చారు. విదేశీ పర్యాటకుల రాకడ ఎఫ్ టీఏ ఈ నాలుగు నెలల కాలంలో మొత్తం ఇది దాదాపు 4.1 శాతంగా నమోదైందని కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. గత ఐదు సంవత్సరాలలో, మన దేశంలో వైద్యం పొందేందుకు వచ్చిన వారిలో బంగ్లాదేశ్ పర్యాటకులు అగ్రస్థానంలో ఉన్నారు. 2024లో 4.82 లక్షల మంది మన దేశానికి వచ్చారు. తరువాత ఇరాక్, సోమాలియా, ఒమన్, ఉజ్బెకిస్తాన్ రోగులు ఉన్నారు.

**NSD**

---------------------------

**BIHAR - AMIT SHAH**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ రోజు బీహార్‌లో పర్యటిస్తారు. సీతామర్హి జిల్లాలోని పునౌరా ధామ్‌లో సీతాదేవి ఆలయ నిర్మాణానికి అమిత్ షా, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ భూమి పూజ చేస్తారు.  ఆలయం దాని చుట్టుపక్కల సముదాయానికి 883 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారు. కాగా అయోధ్యలోని రాముడి ఆలయ నమూనాలో బీహార్ లో కొత్త ఆలయ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించింది. మొత్తం ఆలయ నిర్వహణ కోసం, రాముడి అయోధ్య ఆలయ ట్రస్ట్ మాదిరిగ శ్రీ జానకి జన్మభూమి పునౌరా ధామ్ మందిర్ న్యాస్ సమితి అనే ట్రస్ట్ ను ఏర్పాటు చేశారు. సీతామర్హి నుండి వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా సీతామర్హి-న్యూఢిల్లీ అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలును కూడా కేంద్ర హోంమంత్రి జెండా ఊపి ప్రారంభిస్తారు. ఇది బీహార్‌లోని అనేక ముఖ్యమైన ప్రదేశాల ద్వారా న్యూఢిల్లీ, సీతామర్హి మధ్య ప్రత్యక్ష రైలు మార్గాలను అనుసంధానం చేస్తుంది. ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి ప్రసంగిస్తారు.

**NSD**

---------------------------

**PM-BRAZIL**

భారత్-బ్రెజిల్ దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడానికి  మరింత  కృషి చేయాలని అంగీకరించాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిన్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలాడ సిల్వా తో ఫోన్ లో సంభాషించారు. వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం, ఇంధనం, రక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం, ప్రజల మధ్య సంబంధాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి ఇరువురు నాయకులు అంగీకరించారని ప్రధాన మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసింది. పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై కూడా వారు పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు.

**NSD**

---------------------------

**BREAK**
ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

---------------------------
**NSA**

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ నిన్న మాస్కోలోని క్రెమ్లిన్‌లో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలుసుకున్నారు. అంతకుముందు రోజు దోవల్ రష్యన్ భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయిగుతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అజిత్ దోవల్ మాట్లాడుతూ.. భారత్, రష్యాతో ప్రత్యేకమైన దీర్ఘకాలిక సంబంధాలను కలిగి ఉందని తమ సమావేశం ఈ సంబంధాలకు విలువను జోడిస్తుందని అన్నారు.

**S/B - AJIT DOVAL**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమి  పుతిన్ త్వరలో భారత్ ను సందర్శిస్తారని, తేదీలు దాదాపుగా ఖరారు అయ్యాయని NSA కూడా తెలిపింది. అయితే, ఈ పర్యటన గురించి నిర్దిష్ట తేదీ ఇంకా ఖరారు కాలేదు.

**NSD**

---------------------------

**PM JAMMU**
ఈ నెల 10వ తేదీన అమృత్‌సర్ - శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ వందే భారత్ రైలు మంగళవారం మినహా వారానికి ఆరు రోజులు అమృత్‌సర్ నుండి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రాకు నడుస్తుందని జమ్మూ రైల్వే డివిజన్‌కు చెందిన సీనియర్ అధికారి తెలిపారు. రైలు నంబర్ 26406 ఉదయం 6 గంటల 40  నిమిషాలకు కాత్రా నుండి బయలుదేరి

మధ్యాహ్నం 12 గంటల 20 నిమిషాలకు అమృత్‌సర్‌కు చేరుకుంటుంది, జమ్మూ, పఠాన్‌కోట్ కాంటోన్మెంట్, జలంధర్ నగరం, వ్యాస్‌లో ఆగుతుంది. అదే రైలు అమృత్‌సర్ నుండి సాయంత్రం 4 గంటల 25 నిమిషాలకు బయలుదేరి రాత్రి 10 గంటలకు కాత్రాకు చేరుకుంటుంది. ఇదిలా ఉండగా ఉత్తర రైల్వే కాశ్మీర్ లోయలోని అనంతనాగ్ రైల్వే స్టేషన్ లో సరుకు రవాణా ప్రారంభించింది. కాశ్మీర్ లోయలో ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించే దిశగా ఒక ప్రధాన అడుగుగా, ఉత్తర రైల్వే అధికారికంగా అనంతనాగ్ రైల్వే స్టేషన్‌ను సరుకు రవాణా కోసం తెరిచిందని రైల్వేస్ ఒక ప్రకటనలో తెలిపింది.

**NSD**

---------------------------

**Israel's security cabinet**

గాజా నగరాన్ని ఆక్రమించుకోవాలన్న ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రతిపాదనను ఇజ్రాయెల్ భద్రతా మంత్రివర్గం ఆమోదించింది. గాజాలో యుద్ధాన్ని ముగించడానికి అవసరమైన ఐదు సూత్రాలను కూడా మంత్రివర్గం ఆమోదించింది. వాటిలో హమాస్‌ను నిరాయుధులను చేయడం, హమాస్ వద్ద బందీలుగా ఉన్న వారందరినీ – అంటే బతికి ఉన్నవారిని, చనిపోయినవారిని - తిరిగి ఇజ్రాయెల్ కు అప్పజెప్పడం, గాజాలో సైనిక బల సమీకరణను నిర్వీర్యం చేయడం, తొలగించడం, గాజాలో హమాస్ లేదా పాలస్తీనా అథారిటీ గాని పౌర పరిపాలనను ఏర్పాటు చేయకుండ ఇజ్రాయెల్ భద్రతా నియంత్రణను చేపట్టడం ఉన్నాయి.

**NSD**

---------------------------

**IMD-WEATHER**

ఈరోజు అరుణాచల్ ప్రదేశ్‌లో అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అత్యంత అప్రమత్త జారీ చేసింది. అలాగే  కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌తో పాటు ఈశాన్య ప్రాంతాలలో కూడా ఈ రోజు భారీ వర్షాలు కురియవచ్చు. బీహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలోని కొన్ని చోట్ల ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ సంస్థ తెలిపింది. మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడ మినహా చాలా గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా తెలిపింది.

**NSD**

---------------------------

**EC-RAHUL GANDHI**

ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను భారత ఎన్నికల కమిషన్ తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని తమ సామాజిక మాధ్యమ నిధి నిర్ధారణ పోస్టులో పేర్కొంది. రాహుల్ గాంధీ తాను చెప్పేది నిజమని నమ్మితే, ఎన్నికల నియమం ప్రకారం, ఆయన ఎన్నికల ప్రమాణ పత్రంపై సంతకం చేయాలని ఎన్నికల సంఘం కోరింది. అలా కాని పక్షంలో ప్రజలను తప్పుదారి పట్టించడం మానేయాలని భారత ఎన్నికల కమిషన్ పేర్కొంది.

**NSD**

---------------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

------------------------

**PM JAMMU**

Prime Minister Narendra Modi will virtually flag off Vande Bharat Express train service between Amritsar and Shri Mata Vaishno Devi Katra on August 10. Akashvani Jammu Correspondent reports that a senior

officer of the Jammu rail division, said, Vande Bharat train No. 26406 will run from Shri Mata Vaishno Devi Katra to Amritsar while train No. 26405 will run from Amritsar to Shri Mata Vaishno Devi Katra six days a week except Tuesday. The train No. 26406 will depart from Katra at 6:40 AM and reach Amritsar at 12:20 PM, with stops at Jammu, Pathankot Cantt, Jalandhar City, Vyas. The same train will depart from Amritsar at 4:25 PM and reach Katra at 10 PM. Meanwhile, the Northern Railway has opened Anantnag railway station in the Kashmir Valley for transport of goods. In a statement, Railways said, as a major step towards promoting economic activities in the Kashmir Valley, Northern Railway has officially opened the Anantnag railway station for the movement of goods. With this decision, Anantnag is now equipped to handle the commodity, which will provide a new and efficient transport option for businesses across Kashmir. This station will operate daily from 6 a.m. to 10 p.m. and will carry out all types of goods (except petroleum products) through railway tracks.

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued red alert for very heavy rainfall in Arunachal Pradesh today. IMD said that Arunachal Pradesh will experience heavy rainfall at isolated places till Monday. IMD also predicted heavy rainfall over the reamaining parts of Northeast, alongwith Tamil Nadu, Puducherry and Karaikal today. The weather agency said that thunderstorm accompanied with lightning and gusty winds is very likely at isolated places over Bihar, Jharkhand, Odisha, West Bengal and Sikkim today. It also said, widespread rainfall is very likely over the most parts of the countary except Madhya Maharashtra and Marathwada.

**PAR-ADJOURN**

Both the Houses of the parliament have been adjourned till 12 noon following opposition parties' uproar over various issues. When the Rajya Sabha assembled at 11:00 AM, the House paid tributes to freedom fighters who fought for independence during the Quit India Movement. Deputy Chairman Harivansh said, tomorrow, 9th August, marks 83rd anniversary of historic Quit India Movement which was a defining chapter in the nation's relentless struggle for independence. He said, the movement, launched by Mahatma Gandhi in 1942, marked a decisive and

powerful call to end British colonial rule. The Deputy Chairman said that he had received 20 adjournment notices from different political parties relating to various issues but the notices were rejected citing ruling. He appealed to the opposition members to go back to their seats and allow the House to function. Harivansh said more than 56 hours have been lost due to continuous disruptions in the Rajya Sabha. As the pandemonium continued, the Deputy Chairman adjourned the House till 12 noon.

The Lok Sabha also paid tributes to people who fought for India’s Independence during the Quit India Movement. The House also paid tributes to its former member Satyapal Malik, who passed away in New Delhi this week. Lok Sabha Speaker Om Birla tried to run Question Hour. However, the opposition members started sloganeering demanding discussion on the Special Intensive Revision of electoral roll in Bihar. Mr Birla expressed displeasure over the disruption of the proceedings in the House. As the ruckus continued the Speaker adjourned the House till 12 noon.

Prime Minister Narendra Modi received a call from Brazilian President Luiz Inácio Lula da Silva yesterday. In a statement, Prime Minister's Office informed that during their telephonic conversation, the two leaders agreed to to enhance cooperation in trade, technology, energy, defence, agriculture, health and people-to-people ties. They also exchanged views on regional and global issues of mutual interest. Prime Minister Modi further recalled his visit to Brazil last month. The PMO said, the two leaders also reiterated their commitment to take India-Brazil Strategic Partnership to new heights.

**<><><>**

Israel’s security cabinet has approved Prime Minister Benjamin Netanyahu's proposal to occupy Gaza City. The Cabinet has also adopted five principles for ending the war in Gaza which includes, disarming of Hamas, return of all the hostages - the living and the dead, demilitarization of Gaza, Israeli security control in Gaza and establishment of a civil administration that is neither Hamas nor the Palestinian Authority. Official statement said the Israeli Defence Forces (IDF) will prepare for taking control of Gaza City while distributing humanitarian assistance to the civilian population outside the combat zones.

**<><><>**

National Security Adviser (NSA) Ajit Doval called on Russian President Vladimir Putin at  Kremlin in Moscow yesterday. Earlier in the day, Mr Doval held talks with Russian Security Council Secretary Sergey Shoigu. Speaking on the occasion, the National Security Adviser said, India has a special and long relationship with Russia and it values this relationship. He said, both sides had high-level engagement and these engagements have contributed very substantially. The NSA also said, Russian President Vladimir Putin will visit India soon and the dates are almost finalised. However, no specific date or timeline has been indicated about the visit.

**[(S/B - AJIT DOVAL-PITIN - 23 SEC.]**

**<><><>**

Union Home Minister Amit Shah and Bihar Chief Minister Nitish Kumar will today inaugurate the construction work of a grand temple dedicated to Goddess Sita at Punaura Dham in Sitamarhi district of Bihar. The foundation stone laying ceremony and Bhoomi Pujan for the grand temple will take place this afternoon amidst chanting of Vedic mantras. On this occasion, Amit Shah will also address a public gathering.

<><><>

The Election Commission has rebutted the claims made by Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi wherein he alleged manipulation in the voter list. In a social media fact Check, Election Commission termed these allegation as misleading saying that if Mr Gandhi believes what he is saying is true, then he should sign the Declaration/Oath as per the Elections rule. The commission also said that if Leader of Opposition does not believe in what he is saying, then he should stop arriving at absurd conclusions and misleading the citizens of the country.

**<><><>**

India has recorded more than 1.31 lakh foreign tourist arrivals (FTAs) for medical purposes from January to April 2025, accounting for approximately 4.1% of total FTAs during the period. This was stated by Union Minister for Tourism and Culture Gajendra Singh Shekhawat in a written reply in the Rajya Sabha. Over the past five years, Bangladesh has emerged as the top source country for medical tourists, with 4.82 lakh arrivals in 2024, followed by Iraq, Somalia, Oman, and Uzbekistan.

<><><>